సుగాలీకుటుంబము

ఒక బి. ఏ., ఎల్. టి.

ప్పాత అధికారి వెళ్ళి కొత్తఅధికారి వచ్చినాడన్నవార్త చుట్టుపట్లనున్న గ్రామాలకన్నింటికీ తెలిసింది. ఇంత త్వరలో తెలియడానికి కారణము లేకపోలేదు.

ఆప్రాంతపు కోశమంతా అడవిమయము. ఆఅడవిలో ఒకభాగమునకు ఈయన అధికారి. ఏవ్వూరివాడో తెలియదు. అధికారము చెలాయించేటప్పుడు ముక్కుకుసూటిగా వెళ్ళడం ఈయనమతము. ఈసంగతి ఈయనే పలుపురతో చెప్పటం కద్దు. లోకులు ఈ సన్మార్గమును కాఠిన్య మన్నారు

ఒకనాటిసాయంకాలము ఈయన— పాత్రకు పేరు వుండవలెను, గనుక ఈయనను మునిస్వామి అందాము— కంసాలివానికి వర్తమానము చేసినాడు. ముప్పదితులముల బంగారముతో చేయబడినకంఠె ఒకటి ఆయనభార్య పెట్టుకొనే అలంకారములలో ఒకటి. ఈకంఠెను చెరిపించి నలభైతులాల బంగారపుకంఠె చేయించిపెట్టమని భార్య అడగడము కంసాలిని పిలిపించడమునకు కారణము.

కంసాలి వచ్చినాడు. అతనికి చెప్పవలసిన మాటలు చెప్పుతుండగా అడవికాపరులు ఒకమనిషిని పట్టుకొని మునిస్వామివద్దకు తీసుకు వచ్చినారు.

అడవిలో నల్లమద్దికొమ్మ కొట్టి యీమనిషి తీసుకొని పోతూండగా కాపరులు పట్టుకొన్నారు.

మునిస్వామి విచారణలో తేలినవిషయ మిది. ఈమనిషి బండిచక్రమునకు కొన్ని ఆకులు విరిగిపోయినవట. కానడాని కెక్కడా కర్రలు దొరకలేదట. బండి తోలుకొని జీవించడమే అతని ప్రధానవృత్తిట. అందుచేత అడవిలో కొమ్మ కొట్టినమాట వాస్తవమట.

సన్మార్గగామియైన మునిస్వామి అతనిపై కేసు చేసినాడు. అడవి కేసులకు సాక్ష్యము మొదలైనవి అక్కరలేదు. అధికారిమాటా, మేజిస్ట్రేటుతీర్పూ. నేరస్థునికొంప గుండము! అడవిపరిపాలనలో న్యాయచక్రము పైమాటిమీద ఎప్పుడూ వర్తించుచుండును.

ఆమనిషికి రెండుసంవత్సరముల కఠినవరకను పడినది మునుసామి వచ్చిన నెలలోపుగా ఇట్టి వెన్నో జరిగినవి. ఆయనకీర్తిచంద్రికలు నాల్గువేపులా వ్యాపించిన వంటే ఆశ్చర్య మేమి!

౨

రాక్షసనామసంవత్సరమున సకాలమున వర్షములు లేకపోవుటచేత కొన్నిచోట్లా, వర్షములు వెనకబట్టుటచేత కొన్నిచోట్లా క్షామము సిద్ధించినది. పచ్చని చేలుండవలసిన తావులందు వట్రభూ

ములు కానవచ్చుచున్నవి. సూర్యునివేడిమి సోకాంతి సహింపరానిదిగా నున్నది. నాగస్ఫి, గొబ్బిలు, జిల్లేడులు, పాపటులు, మొక్కలు ఆక్కియు ముాల కొంగనవి. నూతులందు నీరు నానాటికి లోనికి పోవుచున్నవి. చెరువు లెండుకుపోయినవి, విత్తనములకొరకై వెనకటిసంవత్సరము దాచుకొన్న ధాన్యము, జొన్నలు, కొఱ్ఱలు, ఈసంవత్సరము గ్రాసమునకు వినియోగపడుచున్నవి. భూమిపై గడ్డి మొలవలేదు. అడవిలో చెట్లు చిగుర్చలేదు ఆవులకు మేత లేదు. మనుష్యుల కాపుహాలు లేవు.

“ఈయేడు వర్షములు లేక పంటలు లేవు. తినడానికి కాటిపళ్ళైనా పడడంలే” దని ఒకమాలవాడు విలపించినాడు.

ఈకాలమున మనుసామి అధికారములోనున్న అడవికి సమీపమున ఒక వూరిలో ఒకసుగాలీకుటుంబము కాపురముండెను. ఈకుటుంబము ఆవూరికి రావడమునకు పూర్వము ఎర్రకొండలలో వుండేదట. అక్కడ వున్న చెంచువాళ్ళు వీళ్ళ కొంపలో పడి దోచుకొనడముచేతనూ, వీళ్ళపశువులను తోలుకుపోవుటచేతనూ జీవనాధారము లేక యిక్కడకు వచ్చినారు. అడవిలో నివసించినచో చెంచువాళ్ళు బాధపెట్టుదురనే భయముచేత వూళ్ళోనే కాపురమున్నారు.

ఈకుటుంబము కడుబీదస్థితిలో వున్నది. భార్య, భర్తా, పదునుగురుపిల్లలూను. వీరిపై దయదలచి ఒకబ్రాహ్మణుడు తనదొడ్డిలో వీరి నుండనిచ్చెను. ఆదొడ్డిలో పాకవేసుకొని వీళ్లున్నారు.

సుగాలీవాళ్ళు అడవిజాతికి చేరినవారు. చెంచులు, ఎరుకులు, కోయలు, లంబాడీలు, ఒడ్డలూ ఇట్టిఅడవిజాతులే.

సుగాలులకు కొండలూ అడవులూ నివాసస్థానము. వీళ్లు అడవులకు పిల్లలవంటివారు. అడవులు వీరిని కనును, అడవులు వీరిని పోషించును. అడవులు వీరిని భరించును. అడవులకు వీరు తమఅస్థుల నర్పింతురు.

సుగాలీస్త్రీలు అలంకారప్రియలు. వివాహితయైన సుగాలిస్త్రీ చేతులకు ఎముకలతోచేసిన కంకణములను మోచేతివరకు ధరించును. బొంతలలో చిన్న చిన్న అద్దములను కుట్టి గవ్వలను మాలలుగా కుట్టి బొంతల కతికించి ఆబొంతలను లంగావలె కట్టుకొనును, ఉరస్థలి పైకప్పుకొనును. రంగురంగుల గుడ్డలతో నీబొంతలను చేయుదురు. రంగులన్న వారికి ప్రీతి. వారిబొంతలోనైన టోపీని తలపైధరించుటకూడ కద్దు. సుగాలిస్త్రీలు సొగసుగా నుందురు. ఆరోగ్యము సౌందర్యమునకు వన్నె తెచ్చును. వీరికి ఆరోగ్యము సౌందర్యముకూడా కలవు.

పురుషులునుస్త్రీలునుకలసి పండుగదినములలో నృత్యముసల్పెదరు. సుగాలీ

భామలో పదములు పాడెదరు.

అడవులలో కట్టెలనుకొట్టి మోపులుగా గట్టి ఊరూరు దిరిగి వాటి నమ్మి జీవింతురు వీరు. ఇది కొందరివృత్తి. కొందరు అడవులలో పశువులను మేపుకొని జీవింతురు.

ఈసుగాలులు ఇతర అడవిజాతుల వలెనే అప్పుడప్పుడు దారులుకాచి దొంగతనము చేయుటకద్దు. అందు స్త్రీలు గూడ పాల్గొందురు. వీరిలో సాధారణముగా స్త్రీలు పురుషులకన్న బలాఢ్యులు.

కాటకము నానాటికి తీవ్రమైపోయింది. మర్యాదగా కూలిపని చేసుకొని గుక్కెడుఅంబలి త్రాగేవాళ్ళందరికీ చిప్ప చేతికి వచ్చింది. ఊళ్ళల్లో యాచకులసమ్మర్దము ఎక్కువఅయిందని పత్రికలలో మొరలు వినిపించెను. వీధులలో పాటలుపాడుకొనుచూ యాచకులు సంచారము చేయుచుండిరి. "వానదేవుడుపదములు" పల్లెతావుల వినవచ్చుచుండెను.

వానదేవుడా ఓవానదేవుడా
ఇగ నెందు కున్నావు జగమేలునాసామి
చినచిన్న మొలకలు జింకల పాలాయె
వేసినచే లన్ని ఎండెండిపోయె
చుక్కంటి మొగవాళ్లు సూదు లైపోయిరి
ఏకంత మొగవాళ్లు ఎధ్వాడివుండిరి
గుంటిక కొట్టేవాళ్ళ గుండెలారుకుపోయె
నాగలి పట్టేవాళ్ల నడుము లెండుకుపోయె
నెత్తిమీద సూర్యుడా నెలవన్నె కాడా
తలమీద సూర్యుడా దండంబునీకు
ఏనుగం తెద్దులూ ఎత్తుబడి పోతాయి
గాడికట్టిన పసరం గడేంత పోలేదు
ఎక్కడా వున్నావో గ్రక్కునా కదులయ్యా
కురిపించు నాసామి కుంభవర్షాలు
కురవాక మాతోడ కువ్వారమేల
వానలు కురిపించి ప్రాణాలు రప్పించు
వంకలూ నిండంగ వాగులూ నిండ
కురిపించు నాసామి కుంభవర్షాలు
వానదేవుడా ఓవానదేవుడా
ఇగ నెందుకున్నావు జగమేలు నాసామి

3

ఈ సుగాలీకుటుంబము కూలిపనులున్న రోజులలో కూలిపని చేసుకొని పొట్టపోసుకునేవాళ్ళు. కాటకమువచ్చుట కూలిపనులు పోవుట ఒక్కమారు తటస్థించినది. కట్టెలు కొట్టుకొని అమ్మి జీవిస్తామంటే అడవి స్వాధీనములో లేదు. పశువులను కాచుకుందామంటే పశువులు లేవు. అడవిజాతివాళ్లని అడవిని అనుభవించ నద్దనడం పిల్లను తల్లివద్ద పాలుతాగరా దనడమే.

ఈసుగాలీకుటుంబమున యజమాని పేరు రూకల్ నాయక్, అతని భార్య పేరు చంద్రి. వీనికి కొడుకులు కూతుళ్ళు పాలుతాగుపిల్ల మొదలుకుని ౧౫ యేళ్ళవరకు వయస్సువచ్చిన పిల్లలు ఏడుగురు. సూర్యనాయక్, రామునాయక్, పాటేల్ నాయక్, లక్ష్మి, సీత, బద్రి, భారతి వాళ్ళపేర్లు. తండ్రితల్లి పాటుపడి పిల్లలనందరనూ పోషించవలెను. పెద్దపిల్ల లక్ష్మికి వివాహమయినది పండ్రెండవయేట. అత్తవారు తీసుకుపోయి బాధలుపెట్టడంవల్ల అత్తవారింటినుంచి పారిపోయి వచ్చి తల్లివున్న వూళ్ళోనే ఒకశూద్రకుటుంబములో చాకిరీకి ప్రవేశించి పొట్టపోసు

కుంటూంది లక్ష్మి.

తోలికోడి కుయ్యకముందే రూపల్ నాయకుడు చంద్రి బయలుదేరి కొండలమీదికి అడవులలోకి పోతూవుండడం గాదుక, పిల్లలందరూ యింటివద్దనే వుందురు. అడవికిపోయి అక్కడ దేవదారుకూర, పింకికాయలు, పాలపళ్ళు, వెలకికాయ్లు — ఏవిదొరికితే అవి తీసుకువచ్చి ఊరూరూ తిరిగి జొన్నలు కొర్రలు పోగుచేసుకొని మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంటికి వచ్చే వాడుక. అప్పుడు కొట్టిన్నమో, జొన్న సంకటో, జొన్నరొట్టో తయారుచేసి తామింత తిని పిల్లలకింత పెట్టి ఆరోజు గడుపుకునేవాళ్లు.

సుగాలీవాళ్లు కష్టపడి పనిచేసి యింత తింటారు గాని ఒకరిని దేహీ అని చెయ్యిచాపి అడగరు ఇస్తే వద్దనరు.

కొంతకాలం ఈరీతిగా జరిగింది. కరి జలలో తూమము ప్రవేసించినది. అను కూరలూ పండ్లూ కొనేవాళ్ళసంఖ్య నానాటికీ క్షీణించింది. ఇక చేయవలసిన దేమి? చేయుటకు కూలిపనులు లేవు. కాయుటకు పశువులు లేవు. ఆకుకూరలు కొనుటకు మనుష్యులు లేరు. ఇట్టి స్థితిలో నున్నవారే కొందరు యాచకులౌదురు. ఇట్టిస్థితి నున్నవారే కొందరు దారులుకొట్టుటకు మొదలుపెట్టుదురు. ఎవరి దీతప్పు? వారిదా?

౮

అయిదారుగురు పిల్లలు రోటిచుట్టూ మూగినారు, వారెవరు? మోకాలిపై తలవుంచి ధ్యానము చేయుచు కూర్చున్న పోశమ్మలు అగపడెనా? వారి ఆశ్రమములు వేట్లో; హీనస్థైయున్న వేల? వారికి పుణ్య కథుముల వింటకుపోయిన వేం? ఎవరు చేసిబూసి ఒక్కరీతిగా దయామన్నది. అవి యేమి? ఆమె ఎవరు?

ఈతకాడ్ల కొక్కడక్కడ పోగుచేసుకొని వచ్చి వాని నెండబెట్టి తరువాత నాకళ్ళను దంచి గింజలను పారవేసి ఆపొట్టుతో రొట్టెలను గాల్చుకొను చున్నారు రూపల్ నాయక్ కుటుంబము. మార్గము లేనివారికి భగవంతుడు ఏదోక మార్గమును కల్పించకమానునా! కాలి నది ఈతపొట్టుతోనైనను రొట్టె ఒకటి తినుటకు సిద్ధముగా నున్నవారు ఎవరుందురు.

కొంతకాలమిట్లు గడచినది. ఈత పళ్ళుకూడ కొన్నాళ్ళు కరువైనవి. కావా! చెంచువాళ్ళు ఏలమూదిగాలు సుగాలీ వాళ్ళు ఇందరికీ ఎంతకాలము ఈత పళ్ళు ఆధారమై వుండగలవు? ఇంక సాధన మేమి?

ఒకనాటిసాయంత్రమున రూపల్ నాయక్ చంద్రి యిద్దరూ తట్టలుచేతితో పట్టుకు పోయినారు. వాళ్ళపిల్లలు ఊరిలో వీళ్ళగడపలూ వాళ్ళగడపలూ పట్టుకొని కాలము బుచ్చుచున్నారు. మధ్యాహ్న మగుసరికి భార్యాభర్తలిద్దరూ తట్టెడుచింతగింజలను తెచ్చినారు. అవి యేల! ఆచింతగింజలనురోటిలో ఇద్దరూ దంచినారు. నీళ్ళల్లో నానవేసి కడిగి

నారు. ఎండబెట్టి తిరుగలిలో విసరినారు నల్లటిపిండి తయారైనది. వీరు చేయు పనులను పండ్రెండు కన్నులు చూస్తూవున్నవి. ఆపిండితో సాయంత్రమగుసరికి రెండురొట్టెలు తయారైనవి. మెడపట్టులు పట్టుకొనుచూ తమకు తక్కువైనదని కొట్లాడుచూ పిల్లలూ దంపతులూ ఆరొట్టెలను తిన్నారు. ఇంతనీరు త్రాగినారు. ఆదినమునకు భగవంతు డింతయిచ్చినాడు. హాయిగా రాత్రి అందరూ వెన్నెలలో విచారము లేకుండా నిద్రపోయినారు.

కొంతకాల మీరీతిగా జరిగినది. చింతగింజలకుకూడా కరవైనది. కొన్నాళ్ళకు చింతగింజలను వర్తకులు అమ్మ మొదలుపెట్టిరి. పడి అర్థణా! అర్థణా ఆసుగాలీవాళ్ళకు ఎక్కడనుంచి వచ్చును? ఇక చేయున దేమి?

ఒకనాటి సాయంకాలము ఒకసుగాలీకుటుంబము ఆకుబయట ఆకులలో నల్లటిపదార్థము పెట్టుకొని ఆత్రముగా తినుచున్నారు. ఆనల్లటిపదార్థమేమి? చింతచిగురూ చింతపండూ బూడిదలో కలిపి పొయ్యిమీద ఉడికించగా తయారైనపదార్థము. ఈఅంబలి త్రాగి. కడుపునిండా నీళ్ళుత్రాగి చింతలేక హాయిగా నిద్రపోయిరి. ఇట్లు కొన్నాళ్ళు. అడవిలో చింతపండు తెస్తూవున్న వాళ్ళకు శిక్షపడుతూందని వదంతి పుట్టింది. ఇక చేయవలసిన దేమి?

దేవదారుకూర మిగిలిన ఆకుకూరల వలెగాక కొంతసువాసన కలిగియుండును. దీనిని బ్రాహ్మణులు పప్పులో వేసి వండుకొందురు. ఇదిమెంతికూర పప్పువలె నుండును. అడవులలో తిరిగే వాళ్ళు ఈకూరను వ్యాపారివారికి బియ్యమునకూ జొన్నలకూ అమ్ముదురు. కొనువారు లేనప్పుడో?

అడవిసమీపమున నున్న దేవదారుచెట్ల నాశ్రయించి మధ్యాహ్నమగుసరికి ఒకతట్టెడు దేవదారుకూర తెచ్చినారు ఆసుగాలిదంపతులు, కుండలో ఆకూరను పోసి నీళ్లుపోసి వుడకబెట్టిదించినారు. ఆకులలో బెట్టుకొని పిల్లలూ తల్లీదండ్రీ కడుపునిండా తిన్నారు. హాయిగా నిద్రపోయినారు.

ఈరీతిగా కొన్నాళ్లు జరిగింది. అడవియంచుల నున్నకూర నానాటికి తరిగిపోయినది. ఇక చేయవలసిన దేమి?

నడిరాత్రి బయలుదేరి ఎవ్వరూ చూడకుండా యింత దేవదారుకూర దూసుకొని వచ్చి తెల్లవారుసరికి ఇల్లు చేరి ఆరోజు గడుపుకొనవలసివచ్చింది. ఇట్లు కొంతకాలము గడిచినది. ఒకనాడు తోవలో నలుగురు మాలవాళ్ళు కనిపించినారు. రెండురోజులకు ముందు వాడు దేవదారుకూర ఆరీతిగా తీసుకుపోవుచుండగా అడవికాపరులు పట్టుకొనిరట. నూతనోద్యోగికడకు తీసుకుపోయిరట. బొటనవ్రేలిముద్రలను వేయించుకొన్నారట. ఈవర్తమానము సుగాలిదంపతులకు తెలియవచ్చినది. ఇక అడవికి పోవుట ఎట్లు? పొట్ట పో

పించుకొను టెట్లు? పిల్లలను పోషించుట ఎట్లు?

రెండురోజులపాటు సుగాలీకుటుంబమునకు తిండిలేదు. చికుడుబావిలోనుంచి తెచ్చుకున్న నీళ్లే తిన్నారు. ఆనీళ్లే త్రాగినారు. వెన్నెలలో సుఖముగా నిద్రపోయినారు. రెండురోజులు గడచినవి. ఇట్లెన్నిరోజులు గడచును?

కష్టములున్నవారికి భయము తక్కువ. ఏమీ కొన్నను భయముండదు. అధికారులన్న భయము! మృగములన్న భయము! తోడివారన్న భయము! ఆపత్తులు సంభవించునని భయము! భయముంటే కన్న నేమున్నది? కష్టములు వచ్చును. ఉన్నకష్టములలో అవి కలసిపోవును. ఇంక భయమెందుకు?

మరింతజాగ్రత్తగా దేవదారుకూర అడవులలోనుంచి వారు తెచ్చుకొనక తప్పినది కాదు. కొంతకాలము సరిగానే జరిగినది. ఒకనాడు రూపల్ నాయక్ అడవిలో దేవదారుకూర కోయుచుండెను. చంద్రి కొండలలో ఒకచరియలో ఈతచెట్లకు పళ్లున్నవనివిని ఆపళ్లకోసము అక్కడకు వెళ్లినది. రూపల్ నాయకుడు ఒడినిండా కూరకోసుకొని అడవి దాటి వస్తూవున్నాడు. ఇద్దరు అడవికాపరులు అతనిని అడ్డగించినారు. పారిపోయినాడు. పరుగెత్తి వానిని పట్టుకొన్నారు. అతనిని పరీక్షించినారు. దేవదారుకూర కానవచ్చినది. మునసాబు కడకు తీసుకుపోయినారు. దేవదారుకూర కోసినట్లును కొమ్మలను విరిచివేట్లును కేసు. కూర కొయ్యడం తప్పుకాదు, కొమ్మలువిరవడం నేరము. కొమ్మలు విరవడం ఎందుకు? కట్టుకుపోయి అమ్ముకుందామనే కదా, అడవికి నష్టము కలుగ చేయవలెననే ఉద్దేశ్యమే కదా! మేస్త్రీటువద్ద కేసు జరిగింది. రూపల్ నాయకుడు దీనముగా చెప్పుకున్నాడు. తనకు ఏడుగురు పిల్లలని, కూలికి పోవడము వృత్తని, కూలిపనులు లేవని. తిండానికి ఈతపళ్ళు కరవైనవని. బూడిద తాగుదామంటే చింతకాయ కరవైంది. చింతపిక్కలు తిన్నారు. ఏ భుక్తి లేనవి. దేవదారుకూరపై ఆతనికుటుంబమంతా ఆధారపడియున్నది. అతను కొమ్మలు విరవలేదట. కూర కోసుకున్నట్లు ఒప్పుకున్నాడు.

మేస్త్రీటు నూతనోద్యోగి చాకచక్యమును మెచ్చుకున్నాడు. సుగాలీవానికి నాలుగుసంవత్సరముల ఖయిదు విధించినాడు.

౫

చంద్రి ఈతపళ్లను ఇంటికి తెచ్చునరికి రూపల్ నాయకుడు ఇంటికిరాలేదు. ఎక్కడైనా కూలికి పోయినాడేమో అని సంతోషించింది. ఈతరొట్టెలను పిల్లలకు పెట్టి తాను తిన్నది. రెండుమూడురోజులపాటు రూపల్ నాయకుడు ఇంటికి రాకుండడము అలవాటే.

రెండురోజులు పోయినమీదట తన భర్తకు ఖయిదువేసినారని చంద్రికి తెలిసింది. ఏమి చేయగలదు! తనరెక్కలతో

ఇందరని పోషించగలదా! ఎడపిల్లను పెద్దపిల్లకు అప్పగించి చంటిపిల్లను చంకబెట్టుకొని ఒకనాడు ప్రయాణమై తెల్లగొండలకేసి పోయినది. తెల్లకొండలలో దాని పట్టాఉన్నాగట. ఈసంగతి పూరి వారికి తెలియదు.

పాకలో నలుగురుపిల్లలు తల్లిదండ్రులకోసము ఆనాటి మధ్యాహ్నమువరకు వేచియుండిరి. ఎవ్వరూ రాలేదు. పాకను విడిచి పూరిలో ఆకలుగొనియా వేర్వేరు దిక్కులకు పోయిరి. వారేమయిరో ఎక్కడుండిరో ఎవరికీ తెలియదు. భూదేవి వారిని కన్నది. భూదేవి వారిని మరల స్వీకరించినది.

రూపల్‌నాయకుడు నాలుగేండ్లు నతర్వాత ఆపూరు వచ్చినాడు. తన కుటుంబము లేదు భార్య తెల్లకొండలకో ఎక్కడకో పోయినదని పిల్లలెక్కడకో పోయినారని పూరువాళ్ళు చెప్పినారు. రూపల్‌నాయకుడు ఆరోజునే బయలుదేరి తెల్లకొండలకు పోయినాడు. అక్కడ వానిభార్య కానరాలేదు.

మునుసామి నానాటికి ధనము గడించడము మొదలుపెట్టినాడు. నాలుకు ఇంత యిచ్చేపద్ధతిమీద తనకు తెలియకుండా అడవిసరకు తెచ్చుకొనవచ్చునని లోపాయికారిగా అడవిమనుష్యులతో రాజీపడ్డాడు. కేసులు తక్కువవైనవి. అధికారి సామర్థ్యమునకు దొరతనము సంతోషించినది.

అది విషజ్వరముల కాలము. ఊరూరా, దేశదేశములా విషజ్వరములే. ఎందరో దాని వాతబడిరి. మునుసామి యింట ప్రవేశించినది విషజ్వరము. భార్యా ముద్దుపిల్లలూ పదిరోజులలో ఎగిరిపోయినారు.

మునుసామి ఒక్కడు, నాఅన్నవాడు లేడు. ధనమునే చుట్టముగా చూచుకొ మొదలుపెట్టినాడు

క్రమక్రమముగా మునుసామి ప్రవర్తన పైఅధికారులకు తెలియవచ్చినది. విచారణ జరిగినది. మునుసామిని ఉద్యోగమునుండి తొలగించిరి.

చిన్ననాటి బంధువులతోను, మిత్రులతోను జీవితము గడపవచ్చునని స్వగ్రామము పోయినాడు మునిసామి. మిత్రబంధుకోటి ఆగ్రామమున నతనికి కరువైనది

Notes

printabulls